ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం 28 మార్చి 2025 www.prajaaswaramdaily.com 2 pm

# 15 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

**తెలంగాణలో పెరుగుతున్న ఎండల తీవ్రత..**

**తెలంగాణలోని 15 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..**

**ఇవాల్టి నుంచి మరింతగా పెరగనున్న ఉష్ణోగ్రతలు: వాతావరణ శాఖ**

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఒక్కసారిగా ఎండల తీవ్రత పెరుగుతుంది. దీని ప్రభావంతో వడ గాలుల వీస్తున్నాయి. ఇక, నేడు తెలంగాణలోని 15 జిల్లాలకు హైదరాబాద్ లోని వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, కొత్తగూడెం, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, ఖమ్మం, కొమరంభీం, మంచిర్యాల, ములుగు, నాగర్ కర్నూల్, నారాయణపేట్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వనపర్తి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. అయితే, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో గరిష్టంగా 41 డిగ్రీలు ఉష్ణోగ్రతలు దాటి పోతున్నాయి. నేటి నుంచి మరింతగా ఉష్ణోగ్రతలు పెరగనున్నాయని చెప్పుకొచ్చారు. అలాగే, ఉత్తర తెలంగాణలోని పలు జిలాల్లో 45 డిగ్రీల వరకు టెంపరేచర్స్ నమోదయ్యే అవకాశం ఉంది.



# బ్యాంకాక్, మయన్మార్‌లో భారీ భూకంపం





**రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదు**

బ్యాంకాక్ : మయన్మార్‌లో శుక్రవారం భారీ భూంకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదైంది. పొరుగున ఉన్న థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రకంపనల కారణంగా పలు భవనాలు ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. బ్యాంకాక్‌లో ప్రకంపనల తీవ్రత 7.3గా నమోదైంది. సెంట్రల్ మయన్మా లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటలకు బ్యాంకాక్ లో ప్రకంపనలు సంభవించాయి. పలు భవనాల్లో అలారమ్ మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీశారు.

ప్రకంపనల ధాటికి అనేక భవనాలు ఊగి పోయాయి. ఓ భారీ భవంతి పైఅంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోని నీరు కిందకు పడి పోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. మరోవైపు, మయన్మార్‌లోనూ అనేక భవనాలు ధ్వంసమైనట్లు తెలిసింది. అయితే.. భూకంపం కారణంగా ఆస్తి, ప్రాణనష్టం వివరాలు ఇంకా తెలియరాలేదు.



# విచారణకు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



**మోకిలాలో 114 ఎకరాల ల్యాండ్ కబ్జా కేసులో హాజరు..**

**గతంలో ల్యాండ్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో జీవన్‌రెడ్డిపై కేసు**

రంగారెడ్డి : ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలంలోని మోకిలా పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. మోకిలలో 114 ఎకరాల ల్యాండ్ కబ్జా కేసులో జీవన్ రెడ్డి విచారణకు హాజరు అయ్యారు. అయితే, గతంలో ల్యాండ్ యజమానులు ఇచ్చిన ఫిర్యాదుపై జీవన్ రెడ్డిపై కేసు నమోదు అయింది. దీంతో ముందస్తు బెయిల్ పాటు అరెస్టు చేయవద్దంటూ సుప్రీంకోర్టును అతను ఆశ్రయించారు. అరెస్టు చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పు విచారణకు కావాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాలతో మోకిలా పోలీసుల ఎదుట విచారణకు హాజరు అయ్యారు జీవన్ రెడ్డి. గతంలో భూ యజమానులతో పాటు మీడియాపై దాడులకు జీవన్ రెడ్డి అనుచరులు పాల్పడ్డారు.

# పరువు హత్య కేసులో నిందితుడి అరెస్టు

హైదరాబాద్ : పరువు హత్య కేసులో నిందితుడిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. యువతి తండ్రి సదయ్యను చీమలపేట వద్ద పట్టుకున్నారు. కేసు వివరాల్లోకి వెళితే.. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండల పరిధిలోని ముప్పిరితోటలో యువతి, ఇదే గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్(17) స్నేహితులు. స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఈ విషయం యువతి తండ్రికి తెలియడంతో కూతురిని హెచ్చరించారు. అతడితో మాట్లాడొద్దన్నాడు. అయినా ఇద్దరూ ఫోన్ లో , బయట మాట్లాడుకుంటున్నారు. దీంతో కోపోద్రిక్తుడైన సదయ్య.. యువకుడి హత్యకు ప్లాన్ చేశాడు. గురువారం రాత్రి గ్రామ శివారులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయికుమార్ తన పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటుండగా.. అతనితో గొడవకు దిగి గొడ్డలితో దాడి చేశాడు. సాయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే తోటి స్నేహితులు సుల్తానాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాయి కుమార్త అతను ప్రాణాలు విడిచాడు. రంగంలోకి దిగిన పోలీసులు రెండు బృందాలుగా నిందితుడి కోసం గాలించి చివరికి చీమలపేట నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్



**ప్రజాధనం దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై పిటిషన్**

ఢిల్లీ : ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై పిటిషన్ దాఖలైన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదు చేయాలని ఇటీవల ఢిల్లీ కోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా దిల్లీ పోలీసులు కేజ్రీవాల్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈమేరకు పోలీసులు న్యాయస్థానానికి నివేదికను సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోందని, మరింత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. దీంతో తదుపరి విచారణను ఏప్రిల్ 18కి కోర్టు వాయిదా వేసింది. 2019లో ద్వారకలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటుచేయడానికి ప్రజానిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ దిల్లీ రౌజ్‌అవెన్యూ కోర్టు లో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో కేజ్రీవాల్ సహా ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనను ఢిల్లీ కోర్టు అంగీకరించింది.

# ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

**వచ్చే నెల పార్టీ రజతోత్సవ వేడుకలు**

**మండలిలో బలమైన గళం వినిపించా : ఎమ్మెల్సీ కవిత**




హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రజల పక్షనా శాసన మండలిలో బలమైన వాయిస్ వినిపించారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, మిర్చి పంటకు మద్దతు ధర, పెళ్లి చేసుకునే ఆడ పిల్లలకు తులం బంగారంపై గట్టిగానే ప్రభుత్వాన్ని ప్రశ్నించామన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మహిళలను ఉద్దేశించి పరుష పదజాలలు ఉపయోగించారని పేర్కొనింది. ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు నిలదీసిన వారి దగ్గర నుంచి కనీస సమాధానం కూడా రాలేదని చెప్పుకొచ్చింది. అలాగే, ఎమ్మెల్సీలుగా రిటైర్ అవుతున్న వారు.. ప్రజలకు పార్టీకి ఎంతో సేవ చేశారు అని ఎమ్మెల్సీ కవిత వెల్లడించింది.

అయితే, ఎమ్మెల్సీగా రిటైర్ అయిన వారికి విరామం మాత్రమే కానీ విశ్రాంతి కాదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చెప్పుకొచ్చింది. భవిష్యత్ లో వీరి సేవలను కేసీఆర్ తప్పకుండా వినియోగించుకుంటారు.. వచ్చే నెల బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు జరగబోతున్నాయి.. ఈ సందర్భంగా వరంగల్ ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నాం.. ఇప్పటి వరకు ఏ పార్టీ నిర్వహించని అంత పెద్దగా ఈ సభా ఉండబోతుంది.. కుంభమేళాను తలపించేలా ఈ సభ జరగనుందన్నారు. వరంగల్ లో జరిగే బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరవ్వాలని ఎమ్మెల్సీ కవిత తెలిపారు.

## కేటీఆర్‌కు ఆహ్వానం

**ఐడియాస్ ఫర్ ఇండియా-2025' సదస్సుకు రండి**

**బ్రిడ్జ్ ఇండియా వ్యవస్థాపకుడు ప్రతీక్... లేఖ**



హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక సదస్సుకు ఆహ్వానం అందింది. బ్రిటన్‌లో జరిగే 'ఐడియాస్ ఫర్ ఇండియా–2025' సదస్సుకి రావాలంటూ బ్రిడ్జ్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. మే 30 తేదీన లండన్‌లోని రాయల్ లాంకాస్టర్ హోటల్లో జరిగే సదస్సుకు కేటీఆర్‌ను ముఖ్య వక్తగా పిలుస్తూ బ్రిడ్జ్ ఇండియా వ్యవస్థాపకుడు ప్రతీక్ దత్తానీ తాజాగా ఆహ్వాన లేఖ పంపారు.

ఈ కార్యక్రమానికి హాజరైతే భారత్, ఇంగ్లాండ్ దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరుచుకునే అవకాశం కలగడంతో పాటు, తెలంగాణతో ప్రత్యేక అనుబంధం ఏర్పడే అవకాశం ఉందని ప్రతీక్ ఆశాభావం వ్యక్తం చేశారు.'ఐడియాస్ ఫర్ ఇండియా' సదస్సుకి భారత్–బ్రిటన్ వ్యాపార రంగ ప్రముఖులు, పాలసీ మేకర్లు, తెలుగు ప్రవాసులు సహా 900 మందికి పైగా ప్రముఖులు హాజరవుతారు.